నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# రంగారెడ్డి
సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES



**పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో** కల్వకుర్తి నియోజకవర్గంలో 1.50లక్షల ఎకరాలకు కృష్ణా నీరందించే బాధ్యత తనదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ కల్వకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆదివారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరై ప్రసంగించారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు పుట్టెడు కష్టాలు పడ్డారన్నారు. కరెంట్, సాగునీరు లేక, పంటలు పండక పాలమూరు ప్రజలు వలసలు వెళ్లారన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని, ధరణిని తీసేస్తే దళారీ వ్యవస్థ రాజ్యమేలుతుందన్నారు. రైతుబంధు నిలిచిపోతుందని, ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపిస్తే ఆయన అడిగినన్ని పనులను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

–కల్వకుర్తి, నవంబర్ 19

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలతో కల్వకుర్తి నియోజకవర్గం సస్యశ్యామలం

కాంగ్రెస్ వస్తే కరెంట్ కాటగలుస్తది, రైతు బంధుకు రాంరాం, దళితబంధుకు జైభీం.. మళ్లీ దళారీ వ్యవస్థ రాజ్యమేలుతది

ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి

జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకొని మరింత అభివృద్ధిని స్వాగతించండి

కల్వకుర్తి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

# 1.50లక్షల ఎకరాలకు
# కృష్ణా నీళ్లిస్తాం

లోపలి పేజీల్లో..


కల్వకుర్తి బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష ప్రజానీకం

# 10 హెచ్‌పీ మోటర్లా.. బోరు మనాల్సిందే



**వ్యవసాయానికి** బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వాదనలపై ఉమ్మడి జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. వ్యవసాయ రంగం, దాని అవసరాలు, కరెంట్, భూగర్భ జలాలు, పంపు మోటర్లు, వాటి వాడకం ఇలా ఎందులోనూ కనీసం అవగాహన లేదన్నట్లుగా రేవంత్‌రెడ్డి పూటకో తీరుగా మాట్లాడుతుండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న ఆయన దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కాని 10హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు కరెంట్ చాలదా అని అంటున్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విజన్‌తో గాడిలో పడిన వ్యవసాయాన్ని ఆగం చేసేందుకు ఇప్పటి నుంచే రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని రైతులు అనుమానిస్తున్నారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. ఉన్న మోటర్లను పక్కనేసి 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటే కనీసం ఒక్కో మోటరుపై ఒక్కో రైతు లక్ష నుంచి రెండు లక్షల రూపాయల అదనపు భారం మోయాల్సిందే. ఇవన్నీ ఏమీ ఆలోచించని రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై అడ్డగోలుగా మాట్లాడడం తగదని, కాంగ్రెస్ నేతల జిమ్మిక్కు రాజకీయాల మాయలో పడబోమని రైతులు స్పష్టం చేస్తున్నారు. -రంగారెడ్డి, నవంబర్ 19(నమస్తే తెలంగాణ)

పెద్ద మోటర్లతో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం

రైతుపై అదనపు భారం

కాంగ్రెస్ మాటలను నమ్మితే.. రైతుల బతుకులు ఆగం

రేవంత్‌పై జిల్లా అన్నదాతల ఆగ్రహం


12



# జనం లేక వెలవెల

## బీజేపీ సభకు ప్రజలు కరువు.. ఖాళీగా కుర్చీలు

రంగారెడ్డి, నవంబర్ 19( నమస్తే తెలంగాణ): తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార సభలు జనాలు లేక వెలవెల బోతున్నాయి. ఓట్ల కోసం మాయమాటలు చెప్పేవారిని ప్రజలు నమ్మడం లేదు. ఆదివారం చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో జరిగిన బీజేపీ సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరుకాగా, జనం లేక అట్టర్ ఫ్లాప్ అయ్యింది. జన సమీకరణకు బీజేపీ నేతలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. నడ్డా.. ప్రసంగంలో కొత్తదనం కొరవడడంతో వచ్చిన కొద్ది మంది సైతం మధ్యలోనే వెళ్లిపోయారు.